

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రామలింగయ్య

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

వేములపల్లి, అక్టోబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామలింగయ్య సూచించారు. సోమవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం తేమ ఉండేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. వరి ధాన్యం ఏ గ్రేడ్‌కు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం అనూక్, సీసీ రమణయ్య,
జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, బుక్ కీపర్ దివ్య, సభ్యులు లూర్ధమ్మ, సైదమ్మ, జానమ్మ, శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పనకు మండలి చైర్మన్ గుత్తా పరామర్శ

మిర్యాలగూడ, అక్టోబర్ 30: రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.
విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి విజయసింహారెడ్డిని పరామర్శించారు.
మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిని పరామర్శిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**10th మెమో పోయినది**

పర్వతపు గౌరి, D/o.పోతులూరు, R/o.అనాజిపురం, మం॥పెన్‌పహాడ్, జి॥సూర్యాపేట, Roll No.2230107579, March 2022 అను పేరుగల 10th మెమో అనాజిపురం నుండి పెన్‌పహాడ్‌కు ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥ సెల్:9347830509.

NLG-

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**WANTED**

★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059


# అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

- పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసే ఆయా పార్టీల నుంచి అనేక మంది బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన 30 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కారు గబీఆర్‌ఎస్ నాయకులు కొడాలి ప్రభాకర్‌రావు, పరంగి సురేష్ ఆధ్వర్యంలో రాజు, వేణు, సత్యం, నగేష్, వెంకన్న, పరంగి, సోమేష్, రాంబాబు, వెంకన్న బీఆర్‌ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ భార్గవ్, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి తదితరులున్నారు.



గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

### సీఎం సభకు భారీగా తరలిరావాలి

మిర్యాలగూడ: పట్టణంలోని క్యాంపు గ్రౌండ్‌లో నేడు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజలు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ సభతో ప్రజల్లో ఉత్సాహం వస్తుందన్నారు.

### సభను విజయవంతం చేయాలి

వేములపల్లి: సీఎం కేసీఆర్ సభకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి కోరారు. సోమవారం శెట్టిపాలెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే భాస్కర్‌రావు గెలుపునకు కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్‌గౌడ్, మల్లయ్యయాదవ్, గౌరు శ్రీను, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

# నాడు తీవ్ర వెనుకబాటు.. నేడు అభివృద్ధి వైపు పయనం

### శెట్టిపాలెం .. సరికొత్త సోయగం

- బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధికి బాటలు
- ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- ఆనందంలో గ్రామస్థులు



గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

వేములపల్లి, అక్టోబర్ 30: మండలంలోని శెట్టిపాలెం గ్రామం గత పాలకుల హయాంలో వెనుకబాటుతనానికి గురైంది. నేడు అభివృద్ధి బాట పట్టింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి రూ.46కోట్లను గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసింది. పల్లె దవఖానకు రూ.20లక్షలు, రైతువేదిక నిర్మాణానికి రూ.22లక్షలు, శ్మశాన వాటిక, కంపోస్టు షెడ్, పల్లె ప్రకృతివనంలను రూ.19లక్షలతో నిర్మించారు. మంచి నీటి సరఫరా కోసం మిషన్ భగీరథతో ద్వారా సుమారు రూ.76లక్షలతో ఇంటింటికి పైపులైను వేసి నల్లాలను ఏర్పాటుచేశారు. గ్రామంలో వైకుంఠధామం, రైతువేదిక, పల్లె ప్రకృతి వనం నిర్మించారు. గ్రామ చెరువును మిషన్‌కాకతీయ ద్వారా రూ.1.23 కోట్లతో పూడిక తీయించారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో గ్రామం ప్రగతిపథాన పయనించడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

### రూ.2కోట్లతో సబ్‌స్టేషన్ ఏర్పాటు

ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో 11 కేవీ సబ్‌స్టేషన్‌ను రూ.2 కోట్లతో ఏర్పాటుచేసి రైతులకు నిరంతరం విద్యుత్‌ను అందుబాటులోకి తెచ్చారు. నీటి కొరత తీర్చేందుకు ఇంటర్నల్ పైపులైన్లు, కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు సుమారు రూ.60లక్షలతో ఏర్పాటుచేశారు.

### సీసీ రోడ్ల నిర్మాణం

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాక మునుపు గ్రామ రోడ్లన్నీ చినుకుపడితే చిత్తడిగా మారేవి. ఎమ్మెల్యే సహకారంతో రూ.1.97కోట్ల వ్యయంతో సీసీ రోడ్లను నిర్మించారు. మురుగు కాల్వల నిర్మాణానికి రూ.70 లక్షలు ఖర్చు చేసి పారిశుధ్యానికి పెద్దపీట వేశారు.





శెట్టిపాలెం గ్రామ పరిధిలో నిర్మించిన వైకుంఠధామం

### రైతుబంధు ద్వారా 2,720మందికి లబ్ధి

బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. రైతుబంధు ద్వారా 2,720మందికి రూ.20.81కోట్లను అందించారు. సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.43.33లక్షలను 77మందికి అందించారు. 21 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద రూ. రూ.1.05 కోట్ల ను అందించి ఆ కుటుంబాలను భరోసానిచ్చింది

### సంక్షేమ పథకాలు అందుతున్నాయ్..



బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం. రాష్ట్ర ఏర్పాటు అయ్యాక ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. నియోజికవర్గ పరిధిలో ఇంత అభివృద్ధి జరిగిందంటే అది ఎమ్మెల్యే భాస్కర్‌రావు కృషి ఫలితమే.

– మజ్జిగపు పద్మ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్

### సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు

మా ఊరిలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు. ఎమ్మెల్యే భాస్కరరావు గ్రామాభివృద్ధికి పెద్దపీట వేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరిగింది. వచ్చే ఎన్నికల్లో భాస్కర్‌రావునే మళ్లీ ఎమ్మెల్యే గెలిపించుకుంటాం.

– బంటు పిచ్చయ్య, స్థానికుడు